# సుగుణ హాస్పిటల్స్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం






**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

వివాహమై సంతానం లేక ఏళ్ల తరబడి మానసిక వేధనతో జీవితాన్ని నెట్టుకొస్తున్న దంపతులకు శుభవార్త. ఎందుకంటే ఖమ్మం చర్చికాంపౌండ్ రోడ్‌లోని సుగుణ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నేడు రేపు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం అయ్యాయి. సంతాన సాఫల్యతలో రాష్ట్రంలో తమ కంటూ ఒక ప్రత్యేకతను కలిగి ఉన్న అవిర హాస్పిటల్స్ సంతాన సాఫల్య నిపుణురాలిగా పేరున్న డా. విజయరెడ్డి సారధ్యంలో పలువురు వైద్య బృందం ఈ మెడికల్ క్యాంప్‌లో పాల్గొంటారని సుగుణ హాస్పిటల్ వైద్యురాలు డా.సుగుణ, మేనేజ్‌మెంట్ ధనాల ప్రసాద్ తెలిపారు. ఈ క్యాంప్‌లో సంతానం లేని దంపతులకు ఉచితంగానే వైద్య సేవలు, అవగాహన



కల్పించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు ఉచితంగానే కన్సల్‌టెన్సీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ ఉచితంగా చేసి తగు సూచనలు ఇస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**నేడు, రేపు ఉచిత మెడికల్ క్యాంప్...**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సంతానంలేని దంపతుల కోసం ఉచితంగానే వైద్యంలో అవగాహన కల్పించేందుకు, కౌన్సిలింగ్, పలు రకాల స్కానింగ్‌లు ఉచితంగానే ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొచ్చినట్టు డా.సుగుణ తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంతాన భాగ్యం కలిగేలా మెడికల్ క్యాంప్‌కు రావాలని కోరారు. ఫెర్టిలిటీ సెంటర్లలో ఎంతో ఖరీదైన ఈ వైద్యం పేద, మధ్య తరగతి ప్రజలకు అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకే ఈ రకమైన మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు. ఖమ్మం నగరంలోని చర్చి కాంపౌండ్ రోడ్‌లోని సుగుణ హాస్పిటల్‌లో ఈ మెడికల్ క్యాంప్ రెండు రోజుల పాటు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఖమ్మం సుగుణ హాస్పిటల్స్ సారధ్యంలో హైదరాబాద్ లోని అవిర హాస్పిటల్స్‌కు చెందిన డా.విజయరెడ్డి నేతృత్వంలో ఈ మెడికల్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు.